
కందుకూరు టీడీపీ కార్యాలయంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఇంటూరి


కందుకూరు టీడీపీ ఆఫీసులో కేక్‌కట్ చేసి అందరికి పంచిపెడుతున్న ఎమ్మెల్యే


అన్న క్యాంటీన్ వద్ద కేక్ కట్‌చేసి ఎమ్మెల్యే




అన్న క్యాంటీన్‌లో పేదలందరికీ స్వయంగా భోజనం వడ్డిస్తున్న ఎమ్మెల్యే


పంచాయతీరాజ్ కార్యాలయం వద్ద చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే


కందుకూరు టీడీపీ కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే ఇంటూరి

# తరతరాలు గుర్తుంచుకునే గొప్పనేత చంద్రబాబు-ఎమ్మెల్యే

## ఎమ్మెల్యే ఇంటూరి ఆధ్వర్యంలో కందుకూరులో అట్టహాసంగా చంద్రబాబు పుట్టినరోజు వేడుకలు,హ్యాపీబర్త్ డే చంద్రబాబు సార్

**కందుకూరు శిఖరజనసాక్షి:** ముఖ్యమంత్రి చంద్రబాబు 76వ జన్మదినం వేడుకలను కందుకూరులో అట్టహాసంగా నిర్వహించారు.నియోజకవర్గం నలుమూలల నుంచి పార్టీ నేతలు,కార్యకర్తలు, బాబుగారి అభిమానులు పెద్ద సంఖ్యలో తరలి రావడంతో పట్టణంలో పండుగ వాతావరణం ఏర్పడింది.స్థానిక పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు.ముందుగా స్వర్గీయ ఎన్టీఆర్ విగ్ర హానికి పూలమాలవేసి నివాళులర్పించి వేడుకలను ప్రారంభించారు.భారీ కేక్‌కట్ చేసి, నేతలకు తినిపించారు.చంద్రబాబుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

తెలుగునేల చిరస్థాయిగా గుర్తుంచుకునేలా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అమరావతి భవిష్యత్తుకు రూపకల్పన చేస్తున్నారని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. టీడీపీ అధ్యక్షుడు దామామల్లేశ్వరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రం విడిపోయిన సందర్భంలో బాబు ప్రజల కోసం పడిన కష్టం మరువ లేమన్నారు.ఆయన ఇచ్చిన ఒక్క పిలుపుతో 33 వేల ఎకరాల భూములను రైతులు త్యాగం చేస్తే, జగన్‌మోహన్ రెడ్డి కక్షగట్టి అమరావతి నాశనానికి కుట్ర పన్నారని విమర్శించారు.సీనియర్ రాజకీయ వేత్తగా భవిష్యత్తును సరిగ్గా అంచనా వేయగలిగే దార్శనికుడిగా చంద్రబాబు అనుభవం. జగన్ లాంటి వ్యక్తుల నుంచి మనల్ని కాపాడుతోందన్నారు.జగన్ హయాంలో పారిపోయిన కంపెనీలు, పెట్టుబడులు, తిరిగి చంద్రబాబుపై నమ్మకంతో రాష్ట్టానికి వస్తున్నాయని ఎమ్మెల్యే నాగేశ్వరరావు తెలిపారు. అమరావతి,పోలవరం,ఐటీ కంపెనీలు,పోర్టులు,ఇలా అన్ని రంగాలలో రాష్ట్టాన్ని అభివృద్ధి చేయటం చంద్రబాబునాయుడుకే సాధ్యమన్నారు.గత ఏడాది ఆయన కందుకూరు వచ్చినప్పుడు, మున్సిపాలిటీ అభివృద్ధి కోసం 50 కోట్లు మంజూరు చేసిన విషయాన్ని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రస్తావించారు.కందుకూరు పట్టణ రూపురేఖలు మారడానికి ఆయనే కారణమన్నారు.చంద్రబాబు సారధ్యంలో,రాష్ట్రం మరింత బలమైన ఆర్థిక,పారిశ్రామిక శక్తిగా తయారు కాబో తోందని అన్నారు.

### చలివేంద్రం ప్రారంభం

పట్టణంలోని పంచాయతీరాజ్ కార్యాలయం వద్ద, మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ఎమ్మెల్యే నాగేశ్వరరావు ప్రారంభించారు.వేసవిలో ప్రజలు, ప్రయాణికుల కోసం మరిన్ని కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆయన అధికారులకు సూచించారు.

### అన్న క్యాంటీన్ వద్ద పేదలతో మమేకమై.

చంద్రబాబు పుట్టినరోజును పురస్కరించుకొని పార్టీ నేతలతో కలిసి అన్న క్యాంటీన్ వద్ద భారీ కేక్‌ను ఎమ్మెల్యే నాగేశ్వరరావు కట్ చేశారు.

అన్న క్యాంటీన్ ట్రస్ట్‌కు 76,000 విరాళం అందించారు. అలాగే పిడికిటి వెంకటేశ్వర్లు 27 వేలు,ఉప్పుటూరి శ్రీనివాసరావు 25 వేలు,అల్లం వెంకటేశ్వర్లు 7,600 రూపాయలు విరాళం ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే స్వయంగా పేదలందరికీ భోజనం వడ్డించారు. ఎక్కడి నుంచి వచ్చారు,ఆహారం ఎలా ఉంటుంది.అని వివరాలు అడుగుతూ వారిని పలకరించారు. అక్కడే నేతలతో కలిసి భోజనం చేశారు. చంద్రబాబు పుట్టినరోజున రాష్ట్రవ్యాప్తంగా అన్న క్యాంటీన్లలో ఉచితంగా అన్నదానం చేసేందుకు శ్రీమతి భువనేశ్వరి,అన్న క్యాంటీన్ ట్రస్ట్ కు 76 లక్షలు అందించిన విషయాన్ని ఎమ్మెల్యే ఈ సందర్భంగా అందరికీ గుర్తు చేశారు.

### ఆసుపత్రిలో పండ్లు పంపిణీ

కందుకూరులోని ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో, ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సహకారంతో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. చంద్రబాబు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించడంతోపాటు రాష్ట్ర ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం కలిగేలా ఆయనకు ఆశీర్వచనాలు అందించాలని ఈ సందర్భంగా నేతలు రోగులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ టీడీపీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, మండల పార్టీల అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు,జనిగర్ల నాగరాజు, పూరిమిట్ల గురునాథం,బుస్సారెడ్డి కృష్ణారెడ్డి, మాదాల లక్ష్మీనర సింహం,నెల్లూరు పార్లమెంట్ ఉపాధ్యక్షులు ఉన్నం వీరాస్వామి, సీనియర్ నాయకులు కంద్రా మాల్యాద్రి, పిడికిటి వెంకటేశ్వర్లు, ఉప్పుటూరి శ్రీనివాసరావు,నాదెళ్ల వెంకటరమణయ్య,చిలకపాటి మధు, షేక్ రఫీ, షేక్ సలాం,షేక్ రూబీ,చదలవాడ కొండయ్య, రాజ్యలక్ష్మి,పాల్గొన్నారు.




కందుకూరు ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో రోగులకు పండ్లు పంపిణీ

# బసిరెడ్డిపాలెంలో పోషన్ పక్వాడపై అవగాహన

**గుడ్లూరు శిఖరజనసాక్షి:** గుడ్లూరు సెక్టార్ పరిధిలోని బసిరెడ్డిపాలెం అంగన్‌వాడీ సెంటర్‌లో ఉలవపాడు ప్రాజెక్టు సీడీపీఓ మాధవిలత ఆదేశాల మేరకు పోషణ పక్వాడ కార్యక్రమంను సోమవారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న సూపర్‌వైజర్ కామేశ్వరి ఈ కార్య క్రమానికి హాజరైన గర్భవతులు,బాలింతలు, ఏడు నెలల నుండి ఆరు సంవత్సరాల లోపు పిల్లలకు పోషణ పక్వాడ గురించి తెలియపరచారు.ఈ సందర్భంగా కామేశ్వరి మాట్లాడుతూ చిన్నపిల్లల మానసిక వికాసానికి అడ్డంగా మారుతున్న సెల్ ఫోన్లు. టీవీలకు దూరంగా ఉంచేందుకు ప్రత్యేక కార్యక్రమం కేంద్ర.రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకొచ్చాయన్నారు.అలాగే రోజువారి ఆహారపు అలవాటుగా మారుతున్న జంక్‌ఫుడ్ తీసుకోవడం వలన పిల్లలు అనేక ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారన్నారు.జంక్ ఫుడ్ వలన కలిగే నష్టాలపై అవగాహన కల్పించడం జరిగింది.పిల్లలు ఎక్కువగా సెల్ ఫోన్లు టీవీలు చూడటం వలన వారి మానసిక వికాసం దెబ్బతింటుందని తద్వారా ఆలోచన శక్తి, తెలివితేటలు.సృజనాత్మకత మందగిస్తుందని,అలాగే మరి కొంతమందిలో మాటలు రాకపోవడం,చూపు మందగించడం,ఊహాశక్తి లోపించటం తదితర సమస్యలు తలెత్తుతాయన్నారు.బుల్లితెరకు చిన్నపిల్లలను దూరంగా ఉంచేందుకు చక్కటి కథలు,ఆటపాటల ద్వారా భాష నైపుణ్యాలు ఆరుబయట ఆటలను ఆడించడం, సంస్కృతి సాంప్రదాయాలపై అవగాహన కల్పించడం.వంటివి చేయాలని అంగనవాడీ కార్యకర్తలకు గర్భవతులకు బాలింతలకు సూచించడం జరిగింది.ఇటీవల కాలంలో జంక్ ఆహారం వినియోగించడం పెరిగిందన్నారు.ముఖ్యంగా బాలింతలు, గర్భవతులు ఈ ఆహారం తీసుకో వడంవలన మధుమేహం,గుండె జబ్బులు,మూత్రపిండాల సమస్యలు ఎక్కువగా తలెత్తుతున్నాయన్నారు.ప్రకృతి సహజ సిద్ధమైన చిరుధాన్యాలు ఆకుకూరలు,కూర గాయలు,పండ్లు తీసుకునేలా అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు మీనా,జి.చిన్నమ్మాయి,ఝాన్సీ.అరుణ, ఏఎన్ఎం రాజేశ్వరి.ఎమ్ఎల్‌హెచ్‌పి. మనీషా,ఆశ వర్కర్ ప్రమీల,గర్భవతులు. బాలింతలు.పిల్లలు పాల్గొన్నారు.



Printed by HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Published by YARAMALA NAGABHUSHANAM, Dr.No.1-9-1,BADEVARIPALEM, VALETIVARI PALEM MANDAL, PRAKASAM, ANDHRAPRADESH - PIN. 523113. RNI : APTEL/26/A1736, E-mail :yaramala786@gmail.com.